MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 164 | గురువారం 15 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గవర్నర్ కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ రామ్మోహన్ నాయుడు ఎంపీ కేశినేని శివనాథ్








**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 15**

విజయవాడలోని పున్నమి ఘాట్ వేదికగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా--2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లాఖ్‌పతి దీదీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ వెలుపల తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ప్రారంభించారు.సరస్ మేళా ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తదితర ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం సరస్ మేళా ప్రాంగణంలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఎంపీ కేశినేని చిన్ని సందర్శించారు. వివిధ రాష్ట్రాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు, హస్తకళా వస్తువులు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వ్యాపార కార్యకలాపాలను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనితతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు

# స్థానిక ఎన్నికల్లో విజయం కోసం ఐకమత్యంగా కృషి చేయాలి

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి విజయానికి నాంది- సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 15:**

రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలోని నాయకులు ప్రజాప్రతినిధులు ఐకమత్యంతో కృషిచేసి పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సూచించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబురాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన అమలాపురం, రామచంద్రాపురం స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు ఇందులో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పాల్గొని పలు సూచనలు చేశారులో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సానా సతీష్, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సిరిగినేడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు తో,



అలాగే ముమ్మిడివరం నియోజకవర్గం మురమళ్లలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కార్యాలయంలో నిర్వహించిన కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వర్ సుంకర పావని, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, టీడీపీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయితో కలిసి

ఈ సమావేశాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, కూటమి పార్టీల మధ్య సమన్వయంపై విస్తృతంగా చర్చించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ స్థానిక సంస్థల్లో విజయాలు, ఏకగ్రీవ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 94% స్ట్రైక్ రేట్ సాధించిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అంతకుమించి విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కూటమి పక్షాలతో సమన్వయం చేసుకొని చేయి చేయి కలిపి ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీకి

# సర్వం సిద్ధం

**ఈరోజు ఐపీఎల్ తరహాలో కలర్ టీషర్ట్స్ ప్రారంభోత్సవం**

**అనంతలో ఈనెల 17 తేదీన శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్ ప్రారంభం**

**టోర్నమెంట్లో మొత్తం 30 ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు**

**మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్**





# సీనియర్ సిటిజన్ల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..





ఏపీ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ..
సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత
అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్..
పెన్షన్ అదాలత్‌కు విశేష స్పందన
రెండో రోజు 75 పెన్షన్, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ..
160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం..

**అంకుశం న్యూస్‌అనంతపురం, అక్టోబర్ 15:** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎ.పి. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్), ఆంధ్రప్రదేశ్ శ్రీమతి శాంతి ప్రియ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రెండవ రోజు గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెన్షనర్లు, ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ హాజరయ్యారు. - అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పెద్దలను గౌరవించే సమాజం గొప్ప సమాజంగా నిలుస్తోందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది తమ సేవా కాలంలో ప్రభుత్వానికి అందించిన సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. జిల్లాలోని పెన్షనర్ల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప చొరవ అని ప్రశంసించారు. గత 70 సంవత్సరాల కాలంలో ఈ తరహా కార్యక్రమం తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి శాంతి ప్రియ మాట్లాడుతూ, పెన్షనర్లు, జీపీఎఫ్ చందాదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఈ అదాలత్‌ను నిర్వహించినట్లు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియతోపాటు, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశల్ కార్తిక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆశ్రిత నౌపాడ, కార్యాలయానికి చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పెన్షనర్లు, ఉద్యోగులకు అందించిన సేవలను ప్రశంసిస్తూ ప్రభుత్వ కళాశాలల రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ (+జ=ూా), అనంతపురం పెన్షనర్స్ అసోసియేషన్,-ూాబూా ప్రతినిధులు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి శాంతి ప్రియకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రెసిడ్యువల్ బ్యాలెన్స్‌లకు సంబంధించి ఏజీ కార్యాలయం స్వయంగా చొరవ తీసుకుని, సంబంధిత వివరాలను పరిశీలించి, అర్హులైన చందాదారులకు అథరైజేషన్లు జారీ చేయడం అసాధారణమైన విషయమని వారు ప్రశంసించారు. ఉద్యోగులు స్వయంగా అభ్యర్థనలు సమర్పించకపోయినా, ఇలాంటి పెండింగ్ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఏజీ కార్యాలయం ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ట్రెజరీ డి.డి. రమణయ్య, సత్యసాయి జిల్లా డిడి నాగరాజరావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టీ.విజయకుమార్, సీనియర్ ఏవోలు వెంకా సురేష్, రమేష్, ఉమ్మడి జిల్లాల ఉద్యోగులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి

శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు
అనంతపురం రూరల్ ఎస్.డి.పి.ఓ అశ్విన్ మణిదీప్ కాకుమాను ఐపీఎస్

**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 15** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించడమే తమ ప్రధాన లక్ష్యమని అనంతపురం రూరల్ సబ్ డివిజనల్ పోలీసు అధికారి (డీఎస్పీ) అశ్విన్ మణిదీప్ కాకుమాను ఐపీఎస్ స్పష్టం చేశారు. ఇటీవల అనంతపురం రూరల్ ఎస్.డి.పి.ఓగా బాధ్యతలు చేపట్టిన ఆయనను అంకుశం ప్రతినిధి ఆప్తాడు శీన గురువారం తన కార్యాలయంలో విశాలాంధ్ర ప్రతినిధి శ్రీనివాసులుకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన స్థానిక ఎన్నికల భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా వివరించారు. ?గుంటూరు జిల్లాకు చెందిన అశ్విన్ మణిదీప్, బీటెక్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పూర్తి చేసి యూపీఎస్సీ సివిల్స్ సాధించి ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో పకడ్బందీ పోలీసు చర్యల వివరాలను ఆయన పంచుకున్నారు.

**ఇంటర్వ్యూ ముఖ్యాంశాలు:**

**సమస్యాత్మక గ్రామాలపై పరిశీలన**

సబ్ డివిజన్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇప్పటికే



ఫ్యాక్షన్ మండలాలైన ఎల్లనూరు, పుట్లూరు, అనంతపురం రూరల్ మండలం, కొడిమి, నరసనాయనకుంట తదితర గ్రామాలను స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలిస్తున్నామన్నారు.

**రౌడీషీటర్లపై బైండ్‌ఓవర్లు -ఆయుధాల స్వాధీనం**

గతంలో ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై, రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి బైండ్‌ఓవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. చట్టవిరుద్ధంగా ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేశామన్నారు.

**అదనపు బలగాల మోహరింపు:**

అతి సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతలను పటిష్టం చేసేందుకు అవసరమైన అదనపు పోలీసు బలగాలను, భద్రతా సిబ్బందిని ముందస్తుగానే సమకూర్చుకుంటున్నామని వివరించారు.

**ట్రబుల్ మోంకర్స్, సోషల్ మీడియాపై సైబర్ నిఘా**

ఎన్నికల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించే ట్రబుల్ మోంకర్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు (ఫేక్ న్యూస్) చేసే వారిపై సైబర్ వింగ్ ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంచినట్లు తెలిపారు.

**ఎలక్షన్ సెల్ ద్వారా నిరంతర కోఆర్డినేషన్**

ఎన్నికల సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం డీఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా 'ఎలక్షన్ సెల్' ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా పరిధిలోని అన్ని స్టేషన్లతో ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేసుకుంటూ సమాచారాన్ని సమీక్షిస్తున్నామని తెలిపారు.

**నాయకులకు, ప్రజలకు విజ్ఞప్తి**

సబ్ డివిజన్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో త్వరలోనే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనలు ఖచ్చితంగా పాటించి, ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు పూర్తి కావడానికి నాయకులు, ప్రజలు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని డీఎస్పీ అశ్విన్ మణిదీప్ కాకుమాను ఐపీఎస్ పిలుపునిచ్చారు.

# బ్రహ్మోత్సవ భక్తులకు విస్తృత వైద్య సేవలు

85 మంది వైద్యులు, 60 మంది పారామెడికల్ సిబ్బందితో నిరంతర వైద్య సేవలు
గరుడసేవ కోసం ప్రత్యేక వైద్య బృందాలు, 20 అంబులెన్సులు సిద్ధం

**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 15** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న లక్షలాది మంది భక్తుల ఆరోగ్య భద్రతకు టీటీడీ విస్తృత వైద్య ఏర్పాట్లు చేపట్టిందని టీటీడీ ముఖ్య వైద్యాధికారి డా॥ కుసుమకుమారి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యవసర వైద్య సేవలతో పాటు నిరంతర వైద్య సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. తిరుమలలోని రాంభగీచా-2 మీడియా సెంటర్‌లో గురువారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వైద్య సేవల వివరాలను వెల్లడించారు.

**85 మంది వైద్యులు.. 60 మంది పారామెడికల్ సిబ్బంది**

ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా 75 మంది వైద్యులతో పాటు శ్రీవారి వైద్య సేవలో మరో 10 మంది వైద్యులు కలిపి మొత్తం 85 మంది వైద్యులు, 60 మంది పారామెడికల్ సిబ్బంది భక్తులకు వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. తిరుమలలోని టీటీడీ వైద్య సిబ్బందితో పాటు స్విమ్స్, బర్డ్, శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల, రుయా ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సీనియర్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కూడా సేవల్లో భాగస్వాములవుతున్నారని వివరించారు.

**ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో సమగ్ర వైద్య వ్యవస్థ**

భక్తులకు సత్వర వైద్య సహాయం అందించేందుకు తిరుమలలోని అశ్విని ఆసుపత్రి, అపోలో ఎమర్జెన్సీ కార్డియాక్ సెంటర్, ఏడు డిస్పెన్సరీలతో పాటు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలిబాట మార్గాల్లో, తిరుమలలో కలిపి 28 ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా క్యూ




కాంప్లెక్స్‌లు, క్యూ లైన్లు, గ్యాలరీల వద్ద అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక ఎమర్జెన్సీ వార్డులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

**అత్యవసర సేవలకు 4 మొబైల్ క్లినిక్‌లు.. 15 అంబులెన్సులు**

బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులు, అత్యవసర వైద్య బృందాలు, నాలుగు మొబైల్ క్లినిక్‌లు, 15 అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు డా॥ కుసుమకుమారి తెలిపారు. భక్తులకు ఎక్కడైనా అత్యవసర వైద్య సహాయం అవసరమైనప్పుడు వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని చెప్పారు.

**గరుడసేవకు ప్రత్యేక వైద్య ఏర్పాట్లు**

గరుడసేవ రోజున భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నాలుగు మాడ వీధుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. సీనియర్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితో పాటు 20 అంబులెన్సులను వాహన సేవ పూర్తయ్యే వరకు అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. రోజూ సుమారు 8 వేల మందికి వైద్య సేవలు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజూ దాదాపు 8 వేల మంది భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా, అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్య సహాయం అందేలా టీటీడీ వైద్య విభాగం సమన్వయంతో పనిచేస్తోందని వివరించారు.

ఈ మీడియా సమావేశంలో టీటీడీ పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి నీలిమ పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతాబ్ది ఉత్సవాలు సత్యసాయి సంస్థల ప్రతినిధులు పర్యటన



**అంకుశం న్యూస్ ఉరవకొండ అక్టోబర్ 15 :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్వామి తమ అవతారాన్ని ప్రకటించిన ఉరవకొండ పట్టణంలోని అవతార ప్రకటన క్షేత్రంలో నవంబర్ 16, 17 తేదీల్లో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమాల గురించి అధ్యయనం చేయడానికి గురువారం ఉదయం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ సేవాదళ్ కోఆర్డినేటర్ ఎస్. కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు సురేంద్ర, జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర మూర్తి, జిల్లా పూర్వపు అధ్యక్షులు డాక్టర్ రామానుజప్ప సాయి అవతార ప్రకటన క్షేత్రం మరియు సత్యసాయి బాల్యంలో విద్యాభ్యాసం చేసిన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి నిర్దేశించిన ప్రేమ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేయాలనే సంకల్పంతో పుట్టపర్తి నుంచి బయలుదేరి దేశంలోని అన్ని రాష్ట్రాలను పర్యటించిన సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథాలు నవంబర్ 16వ తేదీన ఉరవకొండకు చేరుకుంటాయని తెలిపారు. 17వ తేదీ ఉదయం పట్టణంలో నగర సంకీర్తన, స్వామి అవతార ప్రకటన క్షేత్రంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రేమ ప్రవాహిని రథాలు ఉరవకొండ నుండి బయలుదేరి అనంతపురం ధర్మవరం మీదుగా పుట్టపర్తికి చేరుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సత్య సాయి సంస్థల యూత్ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌతమ్, సత్యసాయి మహిళా కళాశాల పూర్వ విద్యార్థిని పార రాధ, పార జయవర్ధన్, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్లు వెంకటరామిరెడ్డి, అనురాధ, అనంతపురం సమితి కె. నరసింహాప్ప,వివిధ సమితుల కన్వీనర్లు పాల్గొన్నారు.

## కదిరి 2వ వార్డు కుటాగుల్ల టీడీపీ అభ్యర్థి తరిగొండ హమీద్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మర్యాదపూర్వక భేటీ



**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:15:** కదిరి మున్సిపాలిటీ 2వ వార్డు టీడీపీ అభ్యర్థి తరిగొండ హమీద్ కుటుంబ సభ్యులను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని,ప్రజల్లోకి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆశయాలను వివరించి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు హరి,గంగరాజు,చింత రమణ,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ .జి. ఎఫ్ 70వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు

రాష్ట్రస్థాయి పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులు..



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 15** 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించినటువంటి బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలు ఒంగోలు డి.పి.ఆర్ ఆనంద్ మినీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో ధర్మవరం మల్టీ స్టార్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు అందులో ఏపీ మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నటువంటి నిమ్మల చైత్ర అండర్ 17 మైనస్ 52 కేజీ విభాగంలో సెమీఫైనల్స్ వరకు పోరాడి బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది. అలానే జీ.వి.ఈ జెడ్పి.జి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి మైనస్ 45 కేజీ అండర్ 17 బి.ప్రణీత బ్రాంచ్ మెడల్ అలానే ప్రియదర్శిని స్కూల్ 9వ తరగతి చదువుతున్నటువంటి జి. శశాంక్ కుమార్ మైనస్ 66 కేజీ అండర్ 17 విభాగంలో సెమీఫైనల్స్ వరకు పోరాడి బ్రాంచ్ మెడల్ కైవసం చేసుకోవడం జరిగింది మరియు వాసవి కాలేజ్ లో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి ఏ.ఉదయ్ అండర్ 17 మైనస్ 70 కేజీ విభాగంలో సెమీఫైనల్స్ వరకు పోరాడి బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది అని కోచ్ ఎస్ ఇనాయత్ భాష మరియు స్కూల్ పి.డి స్వరూప మేడం తో పాటు పిల్లలకు మెడల్స్ ప్రధానం చేస్తూ ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని అభినందించారు

# స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి





**అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం కావాలి,**

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**వైఎస్సార్‌సీపీ నేతలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి దిశానిర్దేశం'**

**అంకుశం న్యూస్ ఉరవకొండ అక్టోబర్ 15 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో గురువారం ఉరవకొండలోని పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, పార్టీ శ్రేణుల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గానికి మంత్రి పయ్యావుల కేశవ్ చేసిందేమీ లేకపోయినా, అన్నీ తానే చేసినట్లు ముఖ్యమంత్రికి ప్రగతి నివేదిక ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ నేతలు మద్యం అధిక ధరలకు విక్రయించడం, బెల్టు షాపుల నిర్వహణ, ఇతర అక్రమాలకు పాల్పడుతున్నారని అదే విదంగా ఇతర అంశాలను, ఇంకా గ్రామాల్లో దౌర్జన్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయని హామీల గురించి ప్రజలకు వివరించాలని విశ్వేశ్వరరెడ్డి కోరారు. ప్రజలతో మమేకమై పార్టీకి మద్దతు కూడగట్టాలన్నారు. జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచి అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరించాలని సూచించారు.ప్రతి స్థానంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్న చోట్ల కూడా గట్టి పోటీ ఇవ్వాలని స్పష్టం చేశారు.అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు, ఒత్తిళ్లకు ఎవరూ భయపడవద్దని విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బెదిరించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నేతలకు తాను అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. ఏ ఒక్క స్థానాన్ని వదులుకోకుండా అన్ని చోట్లా పోటీకి సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో నేతలు అశోక్ కుమార్, కరణం భీంరెడ్డి ,సాధు కుల్లాయి స్వామి,ఈడీగా ప్రసాద్,పచ్చి రవి, నియోజకవర్గంలోని ఐదు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 70 కుటుంబాలు!

**కదిరి మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చేలా భారీ చేరికలు**



**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:15:** కదిరి మున్సిపాలిటీ 27వ వార్డులో సి.ఎం.డి.ఆదిల్ ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ జైనుల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతో పాటు మరో 70 కుటుంబాలు కూడా పార్టీలో చేరడం విశేషం.మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయం పట్ల ఆకర్షితులై,ఆ పాలనను మెచ్చి జైనుల్లా ఆధ్వర్యంలో 70 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి,పేదల అభ్యున్నతి కోసం పార్టీతో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.కదిరి మున్సిపాలిటీలో మొట్టమొదటి కౌన్సిలర్ అభ్యర్థిగా 27 వార్డ్ జైనుల్లాని కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ ప్రకటించారు.ఈ చేరికలతో కదిరి మున్సిపాలిటీలో పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుంది.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం,శుభాకాంక్షలు తెలియజేసిన మక్బూల్.పార్టీలో చేరినవారిలో నాసిర్,సలీం,సమీర్,అల్తామాష్,అభిద్,లడ్డు బాబ్జాన్,షౌకత్,ముస్తఫీర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చంద్ భాష,టౌన్ ప్రెసిడెంట్ బాబ్జాన్ వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి





**జిల్లా ఎస్పీ పి. జగదీష్**

**గుంతకల్లులోని స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల తనిఖీలి**

**మున్సిపల్ కమిషనర్ , గుంతకల్లు డీఎస్పీలతో నామినేషన్ కేంద్రం భద్రతపై చర్చలు...**

**అంకుశం న్యూస్ గుంతకల్ అక్టోబర్ 15** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం లోమున్సిపల్ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణం నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ క్షేత్రస్థాయి పరిశీలన, తనిఖీలు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు.

**గుంతకల్లులో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన**

ఈరోజు గుంతకల్లు పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ ఉన్నత పాఠశాలకు చేరుకున్న జిల్లా ఎస్పీ జగదీష్ అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల నిఘా, డిజిటల్ సెక్యూరిటీ, అగ్నిమాపక జాగ్రత్తలు మరియు మూడంచెల భద్రతా వ్యవస్థకు సంబంధించిన కీలక ఆదేశాలు జారీ చేశారు. భద్రతలో ఎలాంటి చిన్నపాటి లోపాలు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు.

**నామినేషన్ కేంద్రం వద్ద పోలీసు, మున్సిపల్ అధికారులకు సూచనలు**

అనంతరం...నామినేషన్ దాఖలు కేంద్రమైన గుంతకల్లు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మి మరియు డీఎస్పీ శ్రీనివాసరావు గార్లతో సమావేశమై నామినేషన్ ప్రక్రియ నిర్వహణ, భద్రతా చర్యలు మరియు ఎన్నికల కోడ్ (వీజజ) అమలుపై చర్చించారు. నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, అభ్యర్థులు మరియు మద్దతుదారులు కోడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ

సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా: మున్సిపాలిటీ పరిధిలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక బూత్‌లు/ప్రాంతాలను గుర్తించి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలి.

**ఎన్నికల నిబంధనల అమలు**

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) ఉల్లంఘించే వారిపై, ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.

**పటిష్ట బందోబస్తు**

ప్రజలు ఎటువంటి భయందోళనలు లేకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునేలా విశ్వాస పరిరక్షణ చర్యలు (జశీఅటఱసవఅషవ దీబఱశ్రీసఱఅస్త్ర వీఝంబతీవం) చేపట్టాలి.

"ఎన్నికల వేళ శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదు. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని లిఎస్పీ జగదీష్ దిశానిర్ధేశం చేశారు.జిల్లా ఎస్పీ గారితో పాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసరావు, సి.ఐ లు శ్రీధర్ , రమేష్ కుమార్ లు వెంట ఉన్నారు

## యువతకు నిరంతర స్ఫూర్తిప్రదాత ఏపీజే అబ్దుల్ కలాం

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా కలాం జయంతి వేడుకలు**

**దేశ ప్రగతికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి కలాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అంకుశం న్యూస్,అనంతపురం, అక్టోబర్:25:** భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుర వేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా రాష్ట్రపతిగా ఆ పదవికే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి కలాం అని అన్నారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే నిరాడంబరతకు కలాం గారే నిలువెత్తు నిదర్శనమన్నారు.కలలు కనండి వాటిని నిజం చేసుకోవడానికి నిరంతరం శ్రమించండి అని ఆయన చెప్పిన మాటలు నేటికీ కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా ఉంటాయన్నారు.ముఖ్యంగా విద్యార్థులు,యువత కలాం జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహించండి






**ఆర్ఓ, ఏఆర్వోలు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..**

**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 15 :** నిన్న అక్టోబర్ 14న మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలపై షెడ్యూల్ విడుదల అయిందని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినదని, ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో నిష్పక్ష పాతంగా చేపట్టాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా పరిషత్ డిపిఆర్సి సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, మండల ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించి ఆర్ఓ, ఎఆర్ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ ఎన్నికలు ఎంపిటిసి, జడ్పీటీసీ - 2026కి సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు మాత్రమే ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, సొంతంగా నిర్ణయాలు, ఊహలకు తావు ఇవ్వరాదని ఆర్ఓ, ఎఆర్ఓలను ఉద్దేశించి అన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలు, రూల్‌బుక్‌ను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ఎన్నికలు చట్టబద్ధమైన ప్రక్రియ కాబట్టి అధికారులు తమ వ్యక్తిగత అభిప్రాయాలు, సాధారణ అవగాహన లేదా గత ఎన్నికల అనుభవాల ఆధారంగా కొత్త విధానాలు అమలు చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని సంబంధిత రూల్‌బుక్, సర్క్యులర్లు, అధికారిక మార్గదర్శకాల ప్రకారం మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు ముందుగా రూల్‌బుక్‌ను పూర్తిగా చదివి, సందేహాలు వచ్చినప్పుడు అందులోని సూచనలు పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి రిటర్నింగ్ అధికారి తన పరిధిలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, తుది బాధ్యత కూడా సంబంధిత అధికారిదేనని పేర్కొన్నారు. మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒకే అధికారికి ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ బాధ్యతలు కేటాయించబడితే, ఒకే రోజున రెండు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంటే చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేసి విధుల పునర్విభజన చేస్తామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు అందరూ పని చేయాలని, చాలా మంది ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉంటారని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలపై అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సిఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమింపబడిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన ధర్మవరం విద్యార్థిని వి. సింధు...

**జూడో పోటీలలో గోల్డ్ మెడల్**



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 15** ఈనెల తిరుపతిలో నిర్వహించినటువంటి 70వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు ఈ పోటీలలో ధర్మవరం జీ.వి.ఈ జెడ్పి.జి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నటువంటి వి.సింధు మైనస్ 32 కేజీ అండర్ 14 విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయి జూడో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది అలానే 21వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతున్నటువంటి జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది అని జూడో ఎన్.ఎస్. ఎన్.ఐ.ఎస్ కోచ్ ఇనాయత్ భాష తోపాటు పీ.డీ స్వరూప మేడం మెడల్ ప్రధానం చేస్తూ మరియు అలానే జాతీయ స్థాయిలో కూడా పాల్గొని మన మన రాష్ట్రానికి మన ఊరికి మన స్కూల్ కి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మా వంతు క్రీడల పట్ల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హెచ్.ఎం ప్రధానోపాధ్యాయురాలు ఎ. సుమన మేడం అలానే ఉపాధ్యాయ బృందం క్రీడలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది అని కోచ్ ఇనాయత్ భాష తెలియజేశారు